## జాతకం

# జ్యోతిష్యం - కర్మ సిద్ధాంతం

'భాః' అంటే కాంతి, కాంతి విజ్ఞానానికి, ఆనందానికి, పరమాత్మకు సంకేతం. దానిలో 'రతి' (ప్రీతి) గలవారే భారతీయులు. కర్మసిద్ధాంతం అంటే (ఈ జన్మలో కాని, పూర్వజన్మలో కాని) తాను చేసిన పనికి ఫలితం తానే అనుభవించాలి అని కొందరి భావన. కాని చేసిన కర్మకు ప్రతిఫలం అనుభవించుట సార్వత్రికంగా నియమం కాదు.

అప్పు చేసినవాడు తీర్చలేకపోతే జైలుకుపోవుట కర్మఫలితంగా భావిస్తే... 'తీర్చుట' అనే ప్రక్రియ జైలుకు పోకుండా కాపాడుతుంది. అనగా పూర్వం చేసిన కర్మకు అనుభవించుటం ఒక మార్గం అయితే... దానిని నిరోధించుట కొరకు మరో కర్మ చేయుట మరో మార్గం. కావున జాతకంలో ఉన్నది తప్పక అనుభవించాలి అనే విధానం మాత్రం సరియైనది కాదు. బృహజ్జాతక వ్యాఖ్యాత భట్టత్పలుడు "జాతక ఫలితాన్ని అనుభవించుటే తప్పనిసరి అయితే దానిని తెలుసుకొనుట వ్యర్థం. భావి ఫలితాన్ని ముందుగా తెలుసుకొనుటవల్ల రాబోయే దుఃఖం కోసం ఇప్పటినుండి దుఃఖించడం అనే నష్టాలుండటం వల్ల జాతక ఫలితం తెలుసుకోవడమే నష్టప్రదం అవుతుంది. అయితే శాస్త్ర ప్రయోజనం అదికాదు. ఒక జాతకంలో శుభఫలితాన్ని తెలుసుకొని దానికి అనుగుణమైన కృషి చేయడం ద్వారా ఫలితాన్ని సంపూర్ణంగా సాధించవచ్చు. వివరంగా చెప్పాలంటే... దానాదికములైన పుణ్యకర్మల ద్వారా శుభఫలితాన్ని పెంచుకోవచ్చు. దుష్టఫలితాన్ని ముందుగా తెలిసికొనుట ద్వారా దానికి వ్యతిరేక దిశలో ప్రయత్నించి దుష్టఫలితాన్ని జయించవచ్చు. లేదా తగ్గించవచ్చు. ఆ దోష ప్రాబల్య శాతాన్ని గమనించి దాన్ని జయించడం శక్యం కాని పక్షంలో చేసుకోవచ్చు" అని వివరించాడు.

కర్మ ఫలితం ఉంటుంది. అది దుష్టమైనదైనపుడు దాని నివారణకు చేసే కర్మకూ ఫలితం ఉంటుంది. కర్మను కర్మచేతనే జయించాలి. పూర్వం చేసిన కర్మను దానివల్ల వచ్చే ఫలితాన్ని అదృష్టమని, దైవికమని పిలుస్తుంటారు.

"విహన్యాద్దుర్బలం దైవం పురుషేణ విపశ్చితా" అనే వ్యాసుని వచనం పూర్వకర్మను ప్రస్తుత కర్మచే జయించవచ్చునే అభిప్రాయాన్ని బలపరుస్తుంది.

మనమిదివరలో చేసిన కర్మననుసరించి మన జననం సంభవిస్తుంది. మన జననం మనచేతిలో లేదు. కానీ, అప్పటి గ్రహస్థితి పూర్వజన్మకు అనుగుణంగా ఉంటుంది. ఆ గ్రహస్థితి ప్రభావం కాలక్రమంలో దశాక్రమాన్ననుసరించి ఆయా భావనలను ప్రేరేపిస్తుంది. ప్రేరేపించబడిన భావనకు స్పందించిన వ్యక్తి తన భావాలననుసరించి ప్రవర్తించకుండా శాస్త్రం, సామాజిక న్యాయం, అనుభవం ఆధారంగా చేసుకొని వివేకంతో ప్రవర్తించి మంచిని పెంచుకోవడం, చెడును తొలగించుకోవడం, చేయవలసి ఉంటుంది. దోష ఫలితం సిద్ధించే సమయాన్ని జాతకం తెలుపుతుంది. దానిని ముందుగా గుర్తించడం ద్వారా దానిని జయించే అవకాశాన్ని జాతకం కల్పిస్తుంది. లఘు జాతకంలో "యదుపచిత కున్య జన్మని శుభం శుభం తన్య కర్మణః పంక్తిం వ్యం జయతి శాస్త్రమేతత్ తుమసి ద్రవ్యాణి దీపమేవ" అన్నారు వరాహమిహిరుడు. పూర్వజన్మలో చేసిన శుభాశుభ కర్మల యొక్క ఫలానుభవ కాలాలను ఈ శాస్త్రం సూచిస్తుంది. చీకటిలోని వస్తువులను దీపం సహాయముతో గుర్తించినట్లుగా కలుగబోయే శుశాశుభాలను జాతకం ద్వారా గుర్తించి అనుకూల, వ్యతిరేక ప్రక్రియల ద్వారా జీవితాన్ని సుఖవంతం చేసుకొనుటకు ఈ శాస్త్రం సహకరిస్తుంది.

కర్మ 3 విధాలు. ప్రారబ్ధం, సంచితం, ఆగామి ప్రారబ్ధం అంటే... పూర్వ జన్మలో మనం చేసిన కర్మను ఫలితం అనుభవించడం ప్రారంభించింది.

ప్ర – ఆరబ్ధం: ఇంతకు ముందే ఆరంభింపబడింది. దానిని జయించ శక్యం కాదు. విడిచిపెట్టిన బాణం యొక్క మార్గాన్ని మళ్లించడం అంత సులభం కాదు.

సంచితం: సంచిత కర్మ అంటే పూర్వం చేయబడిన నిల్వవున్నది.

ఆగామి అంటే రాబోవుకాలంలో పరిపక్వయ్యేది. మన సత్ప్రవర్తన ద్వారా ఆగామి మంచిగా మలచుకోవచ్చు. మన ప్రతి క్రియల ద్వారా దుష్టమైన సంచిత కర్మను తొలగించుకోవచ్చు. దుష్టదశ వచ్చేవరకు ఆగి దుష్టఫలితాన్ని అనుభవించడం ప్రారంభించిన తరువాత దాన్ని తొలగించుకోవడం అనేది అనారోగ్యం వచ్చాక మందు పుచ్చుకోవడం లాంటిది. జాతకం ద్వారా రాబోయే దుష్ట ఫలితాన్ని ముందుగా గుర్తించి అష్టక వర్గు ద్వారా దాన్ని శాతాన్ని గుర్తించి దుష్ట ఫలితానికి వ్యతిరేకంగా మనం చేయాల్సిన కృషిని అంచనా వేసుకొని ఆధ్యాత్మిక లౌకిక ప్రయత్నం ద్వారా కృషి చేసి దుష్ట ఫలితాన్ని అధిగమించవచ్చు.

ఉదాహరణకి... నిన్న ఒక వ్యక్తిని మనం కొట్టాం. ఈ రోజు అతను మనల్ని కొట్టడానికి పదిమందిని వెంటవేసుకొని వస్తున్నాడు. ఈ విషయాన్ని ముందుగా తెలుసుకొని మనం అతని చేతిలో దెబ్బలు తినటం తప్పనిసరి అని తెలిస్తే... మూడు విధాలుగా అధిగమించవ చ్చు. 1. అతను ఎన్నింటికి వస్తున్నాడో తెలుసుకొని అతను వచ్చే సమయానికి ముందే అతనితో వచ్చే బలగం కన్నా ఎక్కువ బలగంతో వెళ్లి 'క్షమార్పణ' చెప్పడం ఒక మార్గం. జాతకంలో ఉన్న దుష్ట ఫలితం యొక్క శాతాన్ని గమనించి దానాదుల ద్వారా దానికన్నా ఎక్కువ పుణ్యాన్ని సంపాదించి గతంలో తాను చేసిన అపరాధాలను క్షమిం చమని ప్రార్థించేటు వంటిది. ఇది 'దీనిలో సాత్వికత.. ప్రశాంతి వున్నాయి.

2. ఎదుటివాడు 10 మందితో వస్తే అతన్ని జ యించేవిధంగా ఇంకా ఎక్కువ బలగంతో వెళ్లి ఎదిరించడం రెండో మార్గం. జాతకంలో దుష్ట సమయాన్ని గుర్తించి లౌకికమైన దృష్టిని పెంచి దుష్టఫలితాన్ని అధిగమించే ప్రయత్నం చేయ డం ఇలాంటిదే దీనిలో ఉద్రేక ము, కొంత దెబ్బలు తగల డం వంటి నష్టాలు కూడా ఉన్నాయి. 3. అతను వచ్చే సమయానికి అతనికి కనిపిం చకుండా దాక్కోవడం... దీనిలో మానసిక భీతి, ఆందోళన ఉన్నాయి. మనకు జాతకంలో వచ్చే దుష్ట సమయాన్ని గుర్తించి నూతన ప్రయత్నా లు చేయడం. దీనిలో ఆశాంతి, దుఃఖభవన, నిరుత్సాహం ఉంటాయి. ఆ విధంగా చేసి 3 ప్రక్రియ లోనూ "రాబోయే దుష్ట ఫలితాన్ని ముందుగా గుర్తించగలగడం తప్పనిసరి. దాని కి జాతకం ఒక్కటే మార్గం కాగా కర్మ సిద్ధాం తా నికి అనుగుణంగా జాతకం ద్వారా మన జీవి తాన్ని సుఖమయం చేసుకునే అవకాశాలను జ్యోతిష్యశాస్త్రం అనే కరదీపిక చూపుతోంది.

కనుక మన జీవితంలో రాబోయే చెడు సమ యాన్ని కానీ, నడుస్తున్న చెడు సమయాన్ని కానీ, గుర్తించి (ఏమి చేసినా కలిసి రావడం లేదు, సమస్యలు, చిక్కులు, డిప్రెషన్ మొద లైన సమస్యలు... ఏవైనా సరే) జాతకాన్ని వేయించుకొని (మన తలరాతలు మార్చే శక్తి ఈ శాస్త్రానికి లేకపోయినా... ఏ సమయంలో ఏ జాగ్రత్తలు తీసుకొని ఆపదలు, ఇబ్బందుల నుండి బయటపడే యించే పరిస్థితులను మనకు కల్పిస్తుంది. చీకటిలో టార్చ్‌లా, పడవ కి చుక్కానిలా... మనిషికి మార్గాన్ని నిర్దే శిస్తుంది) దానికి తగిన పరిహారాలు "జపం, దానం, హోమం, శాంతి, ఓషధులు, రత్నధారణ, మొక్కల పెంపకం, దేవా లయ దర్శనం, మంత్రజపం... మొదలైనవి పాటిస్తూ... వాస్తుపరంగా చిన్నచిన్న మార్పుల్ని చేసుకొని జీవితాన్ని ఆనందంగా మార్చుకోవచ్చు. జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్లి మందు వేసుకున్నట్లే... ఏదైనా సమస్య వస్తే జ్యోతిష్కుని సంప్రదించి 'పరిహారాలు' పాటించి ఉపశమనం పొందవచ్చు. ■

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.

## రాశిఫలం

### 6-1-2013 నుండి 12-1-2013



**మేషం:** అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం

**(చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ)**

వ్యాపార భాగస్తులు మీ నుండి విడిపోవుదురు. ప్రభుత్వ అధికారుల సహకారం లభిస్తుంది. సిరాస్థి వ్యాపార సంపాదన పెరుగును. భార్య మూలంగా ధనలాభం. ఋణములు వసూలు అగును. కులాంతర వివాహం గాని, అన్య స్త్రీలతో పరిచయం గాని కలుగును.



**వృషభం:** కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥

**(ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)**

ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. కోర్టు గొడవల్లో ఇరుక్కునే అవకాశం ఉన్నది. మీకు సంబంధం లేని వ్యక్తులు మీ పై నిందలు వేయడానికి ప్రయత్నం చేస్తారు. మీ కున్న స్థిరాస్థులపై ఇతరుల కన్ను పడుతుంది.



**మిథునం:** మృగశిర 3, 4 పా॥ అర్ధ. పునర్వసు 1, 2, 3 పా॥

**(కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)**

చేస్తున్న వృత్తి వ్యాపారములలో మార్పు వస్తుంది. మీ ఆలోచనలు, సలహాలు ఇతరుల అభివృద్ధికి సహకరిస్తాయి. బంధువర్గం వారితో విభేదాలు వస్తాయి. దుష్టుల సాంగత్యంతో ఎంత హాని కలుగుతుందో అనుభవపూర్వకంగా తెలుసుకుంటారు.



**కర్కాటకం:** పునర్వసు 4 పా॥ పుష్యమి. అశ్లేష

**(హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో)**

స్థిరాస్థులు అమ్మాలనే ఆలోచన చేస్తారు. వాహనములు నడిపేటప్పుడు జాగ్రత్త వహించాలి. వాహన ప్రమాదములు జరిగే అవకాశం ఉన్నది. మనస్సు కష్టం కలిగించే వార్తలు వినవలసి వస్తుంది.



**సింహం:** మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥

**(మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)**

తాత్కాలిక అభివృద్ధి వస్తుంది. చెడువారితో స్నేహం చేసి మంచి మిత్రులను దూరం చేసుకుంటారు. వ్యసనములపై ఆసక్తి కలుగుతుంది. ఉపాధ్యాయులకు గుర్తింపు, గౌరవం పెరుగుతుంది. సొంత వ్యాపారం చేయాలనే ఆలోచన బలపడుతుంది.



**కన్య:** ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥,

**(టో, పా, పీ, పూ, షా, ణా, ఢా, పే, పో)**

విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం పొందుతారు. ఉద్యోగస్తులకు అధికారులు నుండి వ్యతిరేకత ఉంటుంది. స్త్రీలతో శతృత్వం వస్తుంది. కోర్టు సమస్యలు పరిష్కారం అగును. చర్మ, అజీర్ణ సంబంధ వ్యాధులు బాధిస్తాయి.



**తుల:** చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥

**(రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)**

నూతన వృత్తి కొరకు అన్వేషించేవారి ఆశలు నెరవేరును. ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అవివాహితులకు వివాహం నిశ్చయమగును. విద్యావంతురాలైన స్త్రీతో పరిచయం కలుగును.



**వృశ్చికం:** విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట

**(తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)**

మాతృవర్గం వారితో విరోధం వస్తుంది. జీవిత భాగస్వామికి మంచి ఉద్యోగం లభిస్తుంది. స్థలమార్పు జరుగుతుంది. గతంలో చేసిన పొరపాట్లకు పరిహారం చెల్లించవలసి వస్తుంది. ప్రేమికల మధ్య ఉన్న మనఃస్పర్థలు తొలగిపోవును.



**ధనుస్సు:** మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1 పా॥

**(యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)**

విదేశంలో ఉన్న బంధువుల నుండి సహాయం లభిస్తుంది. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. పిల్లల అభివృద్ధి గురించి శ్రద్ధ తీసుకోవాలి. వ్యక్తిగత ఆరోగ్యం క్షీణిస్తుంది. తల్లితో విరోధం వస్తుంది. భార్య నుండి సహకారం లభిస్తుంది.



**మకరం:** ఉత్తరాషాడ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ట 1, 2 పా॥

**(బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)**

గృహ విక్రయం. మాతృ సంబంధ ఆస్తులకు నష్టములు. విద్యార్థులు పరీక్షలలో తక్కువ మార్కులు సాధిస్తారు. ఉద్యోగులు పై అధికారుల ఆగ్రహమునకు గురి అగుదురు. చెడ్డ వారితో స్నేహము. సంతాన లాభం.



**కుంభం:** ధనిష్ట 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥

**(గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)**

కంప్యూటర్ రంగంలో ఉన్నవారు ఉద్యోగం మారే సూచనలు ఉన్నాయి. మధ్యవర్తిగా ఉండడం వలన నష్టపోతారు. సహోద్యోగులను నమ్మి మోసపోవుదురు. ప్రభుత్వ ఉద్యోగులు విమర్శలనెదుర్కొంటారు. స్థానభ్రంశం లేదా పదవి గండం.



**మీనం:** పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి

**(దీ, దూ, శ్యాం, ఝా, ధా, దే, దో, చా, చీ)**

గతంలో చేసిన పొరపాట్లకు శిక్ష అనుభవించ వలసి ఉంటుంది. మీరు రహస్యంగా ఉంచాలనుకున్న విషయం పదిమందికి తెలిసి అల్లరిపాలు అగుదురు. స్థిరాస్తులు కొనే ప్రయత్నం చేస్తారు. కుటుంబ ఖర్చులు పెరుగును. ప్రభుత్వాధికారుల సహాయం లభిస్తుంది.